**పత్రికా ప్రకటన** **తేది.22.04.2018.**

# వి.ఎమ్.సి వాహనాలలో డీజిల్ దొంగిలిస్తున్న నిందితుల అరెస్ట్

***వారి వద్దనుండి సుమారు రూ.14 వేలు విలువైన 210 లీటర్ల డీజిల్ స్వాధీనం***

విజయవాడ నగర మునిసిఫల్ కార్పోరేషన్ వాహనాలలో డీజిల్‌ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిస్తున్నట్లు ది.06.04.2018వ తేదిన అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో డి.పొ అసిస్టెంట్ ఎగ్జికుటివ్ ఇంజనీర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదులో భాగంగా అజిత్ సింగ్ నగర్ పోలీసువారు వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయగా పోలీసువారికి అందిన పక్కా సమాచారం మేరకు ది.22.04.2017వ తేది ఎక్సెల్ ప్లాంట్ డంప్ యాడ్ సమీపంలో నిందితులను గుర్తించి అరెస్టు చేయడమైనది.

<u>నిందితుల వివరాలు:</u>

**1) శ్రీరాం రవీంద్ర రావు, 2) రెడ్డి రంగా, 3) ప్రత్తి వాడ శివరామ్, 4) కగ్గా పాండు రంగారావు, 5) తాడిశెట్టి వీర బ్రహ్మం, 6) ఎస్.కె.శివ పార్వతి మరియు వీరు ఇచ్చిన సమాచారం మేరకు వి.ఎమ్.సిలో పని చేస్తున్న డ్రైవర్లు అయిన 1) కర్నాటి శ్రీను, 2) జెట్టి శ్రీను.**

విచారణలో... పోలీసు దర్యాప్తులో భాగంగా ది.22.04.2018వ తేది పోలీసు వారకి రాబడిన సమాచారంపై విజయవాడ ఎక్సెల్ ప్లాంట్ డంప్ యాడ్ సమీపంలో డీజిల్ కొనుక్కునే పై ఆరుగురిని అదుపులోకి తీసుకుని వీచారించగా వి.ఎమ్.సి వాహనాలనుండి డీజిల్‌ను దొంగతనం చేసి అమ్ముకొనుచున్న 17 మంది డ్రైవర్లను గుర్తించి వారిలో ఇద్దరు డ్రైవర్లను **1) కర్నాటి శ్రీను, 2) జెట్టి శ్రీను లను** అదుపులోకి తీసుకొవడమైనది ఇంకా సుమారు 50 మందికి పైగా డ్రైవర్ల వరకు ఈ తరహా నేరానికి పాల్పడుచున్నట్లు తేలింది. తదుపరి విచారణలో వారి పేర్లు వివరాలు ఇంకా తెలియవలసి ఉంది. దర్యాప్తు కొనసాగుతుంది.

ఈ క్రమంలో ది.22.04.2018న విజయవాడ ఎక్సెల్ ప్లాంట్ డంప్ యాడ్ సమీపంలో పై నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్దనుండి సుమారు రూ.14 వేలు విలువైన 210 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్-2 ఇంచార్జ్ ఏడిసిపి శ్రీ షేక్ నవాబ్ జానీ గారు, నార్త్ జోన్ ఏ.సి.పి శ్రీమతి శ్రావణీ గారు, అజిత్‌సింగ్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జగన్‌మోహన్ గారు పాల్గోన్నారు.

-- xx --